క్లుప్తంగా

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

ఆర్మూర్: రుద్రూర్‌లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో అనుమానాస్పద స్థితిలో మరణించిన విద్యార్థిని రక్షిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఆమె మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని యూఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దుల నాగరాజు డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్షిత మృతిపట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నాయకులు అభిషేక్ సాయి, హర్ష కళ్యాణ్ పాల్గొన్నారు.

వసతి గృహాల తనిఖీ



బాల్కొండ: మండల కేంద్రంలోని బీసీ బాలికల, సమీకృత బాలుర వసతిగృహాలను సోమవారం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణీ స్రవంతి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బంది సూచించారు. అధికారులు గంగాకిషన్, వార్డెన్ జయశీల ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లిలో ఆదివారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతం క్లబ్ నూతన అధ్యక్షుడిగా చెరుకు పృథ్వీరాజ్, కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా నారాయణగౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. బసవేశ్వర్‌రెడ్డి, లక్ష్మీ, వీరేశం, పెంటయ్య, సుదీర్ బాబు, రఫీయొద్దీన్ గోహార్, జీవీ నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.

నందిపేట గౌడ సంఘం..



నందిపేట్(ఆర్మూర్): పట్టణ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉల్లి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్లుగా గజ్జగౌడ్, గంగాధర్‌గౌడ్, భోజగౌడు, దేవగౌడ్, చిరంజీవిగౌడ్, ప్రసాద్‌గౌడ్, హరీష్‌గౌడ్, భూమగౌడ్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులను గౌడకులస్తులు సన్మానించారు.

శాంతి, సేవా మార్గంలో నడవాలి

బోధన్‌టౌన్(బోధన్): దైవ సన్నిధిలో సేవకులుగా ఉన్న ప్రతీ ఒక్కరు పరిశుద్ధ హృదయముతో నడుచుకోవాలని, శాంతి, సేవామార్గమున నడవాలని మెదక్ ఇన్‌చార్జి బిషప్ డాక్టర్ రూబెన్ మార్క్ అన్నారు. పట్టణంలోని సీఎస్‌ఐ చర్చిలో సోమవారం జీడీసీసీ సేవకుల సదస్సు నిర్వహించారు. రూబెన్ మార్క్ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భక్తులకు దైవదూతగా ఉన్న సేవకులు వారి క్షమాన్ని కోరాలన్నారు. అనంతరం సండే స్కూల్ రెనోవేషన్ చేశారు. పాస్టర్ ముల్కల ప్రభాకర్, వైస్ చైర్మన్ విన్సన్, సామ్యుల్, ఎడ్వర్డ్ ముల్లర్, దమ్మల్ల జ్యోతిరాజ్, పుష్పరాజ్ ఉన్నారు.

అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

- వర్షాలకు నిండిన చెరువులు, వాగుల పరిశీలన
- దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వద్ద సహాయక చర్యలు చేపట్టిన సిబ్బంది
- పునరావాస కేంద్రాలకు వరద బాధితుల తరలింపు



ముప్కాల్ మండలంలో గుండెవాగు ప్రవాహంతో నీట మునిగిన పంట పొలాలు



మెండోరా మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగు



డొంకేశ్వర్‌లోని మాసం చెరువు అలుగును పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అలాగే పలు చోట్ల వరద ఉధృతికి రహదారులు, వంతెనలు కొట్టుకుపోయాయి. పలు ప్రాంతాల్లో పంటలు నీటమునిగాయి. ఈనేపథ్యంలో సోమవారం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ నివాసాల్లో ఉంటున్న ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. డొంకేశ్వర్ మండలంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథచారి, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు చెరువుల అలుగులను పరిశీలించి ఇటువైపు ఎవరూ రాకుండా అడ్డంగా బారికేడ్లు పెట్టించారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామం వెళ్లే మార్గంలో రోడ్డుపై చెట్టు నేలకొరిగింది. దీంతో అధికారులు రోడ్డుపై నుంచి చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. మోర్తాడ్ మండలంలోని మొండివాగు వరద ఉధృతికి మినీ వంతెన కొట్టుకపోయింది. భీమ్‌గల్ మండలం ముచ్కూర్, నర్సింపల్లెల మధ్య ఉన్న వంతెనపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనాలను వెళ్లకుండా రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకున్నారు. భీమ్‌గల్ మండలం పురాణిపేట్ చెన్న చెరువు కట్ట కింద బుంగ ఏర్పడింది. రెవెన్యూ అధికారులు అప్రమత్తమై స్థానిక రైతుల సహకారంతో జేసీబీని ఏర్పాటు చేయించి బుంగను పూడ్పించడానికి మొరం పోయించారు. ఏర్గట్ల మండలంలోని ఏర్గట్ల, తాళ్లరాంపూర్, దోంచంద, గుమ్మిర్యాల్, తడపాకల్‌లలో వాగులు, నదుల ఉధృతిని, ఎస్సారెస్పీని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట్ అన్వేష్‌రెడ్డి పరిశీలించారు. వేల్పూర్ నుంచి రామన్నపేట్ గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు వరద ఉధృతికి కొట్టుకుపోయింది. నందిపేట మండలం ఉమ్మెడ గ్రామ శివారులోని గోదావరి పరివాహక ప్రాంతంలో గల ఉమామహేశ్వర ఆలయం గంగమ్మ ఒడిలోకి చేరింది.



కోమన్‌పల్లిలో ప్రజలను పునరావస కేంద్రానికి తరలిస్తున్న అధికారులు



ఏర్గట్లలో వరద నీటి పరిస్థితిని పరిశీలిస్తున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



భీమ్‌గల్ మండలంలో పర్యటిస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు



పురాణిపేట్ వద్ద సిబ్బందితో మాట్లాడుతున్న అధికారులు



ఎస్సారెస్పీ వద్ద అధికారులతో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి, నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల



నందిపేట మండలంలోని ఉమ్మెడలో నీటమునిగిన ఉమామహేశ్వర ఆలయం



ముచ్కూర్ నుంచి నర్సింగ్‌పల్లెకు వెళ్లేదారిలో వాగులోని చెత్తను తొలగిస్తున్న పొక్లెయిన్



మత్తడి పైనుంచి దూకుతున్న రాళ్లవాగు



వేల్పూర్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగు



ఖండ్‌గావ్ మీదుగా మహారాష్ట్రకు రాకపోకలు నిలిపివేస్తున్న అధికారులు





దొమలెడ్గి శివారులో రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని పరిశీలిస్తున్న పోలీసులు.. నవీపేటలో పర్యటిస్తున్న అధికారులు





నవీపేటలో కూలిన ఇల్లు.. మారంపల్లి గ్రామంలో..



ఇస్సాపల్లిలో రోడ్డుపై కూలిన చెట్టు

వైఎస్సార్‌కు ఘన నివాళి





ఆర్మూర్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. రెంజర్లలో

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు, వైఎస్సార్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. రైతులకు సంక్షేమ పథకాలతో వ్యవసాయాన్ని పండుగ చేసిన మహనీయుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలూర్‌లో..



సాలంపాడ్‌క్యాంప్ గ్రామంలో..



నందిపేటలో..



బోధన్ పట్టణంలో..



మెండోరాలో..

విద్యార్థి సంఘాల నేతల అరెస్ట్



రుద్రూర్: వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రుద్రూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం కళాశాల ముట్టడికి యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతియుతంగా ప్రధాన కార్యాలయం వద్దకు వెళ్లి ప్రిన్సిపాల్‌తో మాట్లాడానికి వచ్చిన తమను ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. విద్యార్థి ఆత్మహత్య ఘటనకు ప్రిన్సిపాల్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ.. కళాశాలలో ఉన్న విద్యార్థులతో మాట్లాడుతామని విద్యార్థి సంఘాల నాయకులు పట్టుబట్టారు. దీంతో వారిని పోలీసులు అరెస్ట్ చేసి వర్ని పోలీస్‌స్టేషన్ తరలించారు. నాయకులు జన్నారపు రాజేశ్వర్, నడిపింటి కార్తీక్, దేవిక, సాయికుమార్, మహేష్, సుధాకర్, శ్యాం, సాయిలు, గౌతం ఉన్నారు.


ముగిసిన రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలు

ఆర్మూర్: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర సబ్‌జూనియర్ టెన్నికాయిట్ జట్ల ఎంపిక పోటీలు సోమవారం ముగిశాయి. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈనెల 31నుంచి వచ్చే నెల 4వరకు జమ్మూకాశ్మీర్‌లో జరిగే సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేసామన్నారు. ఎంపికైన క్రీడాకారులకు అసోసియేషన్ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రూ. 8వేల నగదును అందజేశారు. జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడిదల రవిగౌడ్, టోర్నమెంట్ కన్వీనర్ లక్ష్మీ నర్సయ్య, గంగాధర్, శ్యాంకుమార్, రజనీష్, బొజ్జ మల్లేష్‌గౌడ్, భూపతి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ డివిజన్‌లోని వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల డీలర్ల నియామకానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ ఒక ప్రకటనలో కోరారు. బోధన్ డివిజన్ పరిధిలో 18దుకాణాలు ఖాళీగా ఉన్నాయని, పట్టణంలో 5 దుకాణాలు ఉండగా ఇందులో రెండు వికలాంగులకు కేటాయించడం జరిగిందన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 13లోగా దరఖాస్తులను రూ.500 రుసుం చెల్లించి ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	కావేరి (తెలుగు) - 10.50, 7.35, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 1.10, 10. 40 స్త్రీట్-2 (తెలుగు) 10.40, తంగలాన్ (తెలుగు)- 04.15, అహ. విక్రమార్క (తెలుగు) - 7.35
స్క్రీన్-2	సరిపోదా శనివారం (తెలుగు)- 12.00, 3.35, 7.10, 10.45
స్క్రీన్-3	నేను కీర్తన (తెలుగు) - 12.05, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 3.15, ఆయ్ (తెలుగు) - 6.30, గబ్బర్‌సింగ్ - 9.35

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఏషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు) -10.10, 1.15, 4.20,7.30, 10.40
స్క్రీన్-2	గబ్బర్‌సింగ్(తెలుగు)-10.30,1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-3	తంగలాన్(తెలుగు)-11.50, సరిపోతు శనివారం(తెలుగు)-3.10, 6.45,10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీ-2(హిందీ)-12.15,3.30,6.45, గబ్బర్‌సింగ్(తెలుగు)-10.20
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)-12.00,3.15,6.30, 9.45
స్క్రీన్-3	కాలం రాసిన కథలు(తెలుగు)-10.05, కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.10, నేను కీర్తన(తెలుగు)-4.25, ఆయ్(తెలుగు)-7.40, స్త్రీ-2(హిందీ)-10.45
స్క్రీన్ -4	సీతారాం సిత్రాలు(తెలుగు)-9.40, సరిపోదా శనివారం(తెలుగు)-12.30, తంగలాన్(తెలుగు)-4.05, డిమోంటీకాలనీ-2(తెలుగు)-7.25,10.35
లలితామహల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	తంగలాన్(తెలుగు)-11.00,2.15,6.00, గబ్బర్‌సింగ్(తెలుగు)- 9.15 (రాత్రి)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	గబ్బర్‌సింగ్(తెలుగు)-11.00, 2.15, 6.00 -మిస్టర్ బచ్చన్(తెలుగు)-9.00

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	90,200
22 క్యారెట్స్	68,635		

- నిజామాబాద్ బిజినెస్

ఆధ్యాత్మికం..

శివాలయాల్లో ప్రత్యేక పూజలు



సాక్షినెట్‌వర్క్: పఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని శివాలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్మూర్‌లోని నవనాథ సిద్దులగుట్టపై గల శివాలయంలో నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు పల్లకీ సేవ నిర్వహించారు. భక్తుల కోసం ఆలయ అభివృద్ధి కమిటీ వారు అన్నదానం ఏర్పాటు చేశారు. బోధన్‌లోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో ప్రత్యేకాభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. చౌట్‌పల్లి కోటిలింగేశ్వరాలయం, రుద్రూర్‌లోని రాజరాజేశ్వర ఆలయం, గహనిగుట్ట స్వయంభూ బసవేశ్వరాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.



ఘనంగా ఎడ్లపొలాల అమావాస్య

రుద్రూర్/బోధన్‌రూరల్/బోధన్: బోధన్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సోమవారం రైతులు ఎడ్ల పొలాల అమావాస్య పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లోని ఎడ్లను పట్టు వస్త్రాలతో అలంకరించి పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. ఎడ్లు లేనివారు మట్టితో ఎడ్ల ప్రతిమలను తయారు చేసి పూజలు చేశారు. సాయంత్రంవేళ ఆలయాల చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణలు చేయించారు.



బోధన్‌లోని మారుతి మందిర్‌లో ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, అధికారులు

రైతులతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



అంబం (ఆర్) గ్రామంలో..



డొంకేశ్వర్ మండలంలో..



పోతంగల్‌లో..



ఎడపల్లి మండల కేంద్రంలో..

సంక్షిప్తం

రైతులకు రుణాల అందజేత

మాక్లూర్: మాక్లూర్ సొసైటి పరిధిలో 54మంది రైతులకు సోమవారం వ్యవసాయ రుణాలు ఇచ్చారు. సొసైటీ చైర్మన్ బూరోల్ల అశోక్, ఉపాధ్యక్షుడు గుండారం శేఖర్, సీఈవో ప్రవీణ్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ సొసైటిలో పలువురు రైతులకు పంట రుణాలను సొసైటీ చైర్మన్ లింబారెడ్డి అందజేశారు. డైరెక్టర్లు గట్టువుతల నర్సారెడ్డి, కార్యదర్శి స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణాల పరిశీలన

బోధన్: సాలూర మండల కేంద్రంలో సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులను సోమవారం పంచాయతీరాజ్ ఏఈ లిఖిత పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, జీపీ కార్యదర్శి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు అల్లె రమేష్, సురేష్ పటేల్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి పీహెచ్‌సీలో ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారో తెలుసుకున్నారు. విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వైద్య సేవల్లో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.